THE ANDHRA PATRIKA - MADRAS

ఆంధ్రపత్రిక

6 పేజీలు వెల 1 అణా.

Regd. No. M 1118 సంపుటం 40 సంచిక 108 FOUNDER : DESODHARAKA K NAGESWARA RAO శనివారము 18-7-1953

రాష్ట్రబిల్లును పార్లమెంటుకు సిఫార్సుచేసే ప్రతిపాదనకు అసెంబ్లీ ఆమోదం
—2 వ పేజీ

సూయజ్ వివాదంపై అమెరికా సూచనలు: ఈజిప్టు విదేశాంగ మంత్రికి డల్లెస్ లేఖ
—6 వ పేజీ

బళ్లారిసమస్యపై సరిహద్దు నిర్ణయసంఘంద్వారా తిరిగి పరిశీలన

అవకాశం లేకపోలేదని రాజాజీ హామీ

ఆంధ్ర సరిహద్దు వివాదాల పరిష్కారానికి విచారణ సంఘాలు ఏర్పడాలని అధికార ప్రతిపాదన

వివాదగ్రస్త సరిహద్దులన్నిటినీ చేర్చాలని సభ్యుల ప్రసంగాలు

మద్రాసు, జూలై 17: ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తర్వాత సాధ్యమైనంతత్వరలో, కొన్నిప్రాంతాల్లో ఏర్పడిన తగాదాలను విచారించడానికి ఒకటిగాని, అంతకుమించిగాని సరిహద్దు సంఘాలను నియమించాలనీ, వారు ఆ ప్రాంతాల్లో ఆంధ్రరాష్ట్రి సరిహద్దులను తేల్చవలసి ఉంటుందనీ ఇవాళ మద్రాసు అసెంబ్లీలో మద్రాసు ప్రభుత్వంవారు అధికారికమైన సవరణను ఆంధ్రరాష్ట్రి బిల్లునకు ప్రతిపాదించారు

ముఖ్యమంత్రి రాజగోపాలాచారిగారు సవరణను వివరిస్తూ, వాస్తవానికి బళ్లారి తగాదా సమాప్తమైనదని కేంద్రం భావిస్తున్నదనీ, ఇప్పుడు సభ్యులు తెలిపే ఏకగ్రీవ అభిప్రాయాన్నిబట్టి వారు తిరిగి ఆలోచించే అవకాశం లేకపోలేదనీ అన్నారు ఒరిస్సా సరిహద్దు తగవు ప్రాంతంగా రాదని ముఖ్యమంత్రి విస్కర్వగా చెప్పారు

అధికార సవరణకు తోడు దాదాపు 40 సవరణలపై బిల్లులోని 3, 4 క్లాజులపై గౌరవసభ్యులు చర్చ చేశారు

ఆంధ్ర రాష్ట్రి బిల్లును సభివారు ఆలోచనలోకి తీసుకోవాలనే ముఖ్యమంత్రి ప్రతిపాదన మద్రాసు అసెంబ్లీవారు యోచనలోకి తీసుకున్నారు. బిల్లుకు 379 సవరణలు జరగా ఉన్నవనీ, ఈ సవరణలన్నీ ప్రతిపాదించి మొత్తంమీద చర్చ జరిపి తర్వాత ప్రతి సవరణపైనా ఓటు తీసుకోవడం జరుగుతుందని స్పీకరు శివషణ్ముగం పిళ్లైగారు అన్నారు

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (కమ్యునిస్టు - జగయ్యపేట) మొత్తం మీద చర్చ అంతా పరస్పర విరుద్ధమైన సవరణలు ఉన్నయి, విడివిడిగా ప్రతి పాదనలు, చర్చలు, ఓటు జరగడం మంచిది

ముఖ్యమంత్రి - చాలా సవరణలు చర్చితే చర్చనంగా ఉన్నాయి. విడివిడిగా సవరణలపై చర్చ అవసరం అవసరమైతే విడిగా ఓటు తీసుకోవచ్చుగాని సరదాకు మీద చర్చ చేద్దాం

శ్రీ కె. నాగేశ్వరరావు:- "సామాన్య వివంధనలనూర్చి తీవిధానం అవలంబించవచ్చు మెద్యాగ్లు వచ్చే సరికి సవరణలు విడివిడిగా ఆలోచించవలసి ఉంటుంది.

భిన్నమైన కార్యక్రమాన్ని అనుసరించవచ్చునని స్పీకరు సూచించారు

టి అనంత శాయగారు (కాంగ్రెసు - ఉరవకొండ) ఓట్లను బట్టి సవరణలు వెగ్గడం ఓడటం జరుగుతుంది. ఈ పద్ధతి లో కన్నుల సంఖ్య అల్పము. తా పంగతి పార్లమెంటు జాగ్రత్తగా గమనించాలి

బిల్లులోని మూడవభాగ్గు నిబంధనలు ఆంధ్ర రాష్ట్రి సరిహద్దులనుగూర్చి తెలుపుతున్నవి. వీటిపై చాలాపు 40 సవరణలు అధికారంగాను ఒక సవరణ అధికారంగాను ప్రతిపాదింపబడింది. బళ్ళారి, మెదక్, రూపనగుడి ఫిర్కాలను ఆంధ్రలో చేర్చాలని చాలామంది ఆంధ్రప్రభృతులు సూచించారు బళ్లారిజిల్లాతంతా ఆంధ్రరాష్ట్రంలో చేర్చాలని ప్రకాశంగారి సవరణ చెబుతోంది. అదోని ఆలూరు, రాయదుర్గం తాలూకాలను ఆంధ్రరాష్ట్రం నుంచి తొలగించాలని ఇజారి తిరప్ప (కాంగ్రెసు- కుడ్లిగి)గారు సూచించారు కాపిలాం గోపాలకృష్ణయ్యగారు మెదక్, రూపనగుడి, బళ్ళారిఫిర్కాలు బళ్ళారి, ఉత్తరాన్కాదులు గుడియాత్రం తాలూకాలు, సేలంజిల్లాలోని హోసూరు కృష్ణగిరి తాలూకాలు, మైసూరు రాజ్యంలో కోలారు చెంగుపేటు, చిత్రదుర్గం, తుంకూరులోని ఆంధ్రప్రాంతాలు, హైదరాబాదులోని మహబూబ్నగర్, అదిలాబాద్, నిజామాబాద్, మెదక్, కరీంనగరం, వరంగల్లు నల్లగొండ జిల్లాలు, ఉస్మానాబాదు జిల్లాలోని తాలూకాలు రాయచూరు జిల్లాలోని గద్వాల, ఆలంపూరు తాలూకాలు, మధ్యప్రదేశ్ లో బస్తరు దాండాలోని ఆంధ్రప్రాంతాలు, ఒరిస్సాలోని కోరాపుట్, బరంపురం, పర్లాకిమిడి, గంజాం తాలూకాలు ఆంధ్రరాష్ట్రంలో చేర్చాలని సవరణను ప్రతిపాదించారు. జి సి కొండయ్యగారు బళ్ళారి, మెదక్ఫిర్కాలు రూపనగుడిఫిర్కాల్లోని ఆంధ్ర గ్రామాలు ఆంధ్రరాష్ట్రంలో చేర్చాలన్నారు

కె టి. కోనప్పలింగారు చిత్తూరు జిల్లాలోని అరుతాలూకాలు పరిశిష్ట రాష్ట్రంలో చేర్చాలన్నారు

మద్రాసు, ఆంధ్ర, మైసూరు, ఒరిస్సా, హైదరాబాదు, మధ్యప్రదేశ్ ప్రభుత్వాలు పరస్పర సంప్రతింపుల వల్లగాని, సరిహద్దుసంఘాలవల్ల గాని సరిహద్దులను పరిష్కరించుకోవాలని టి ఎస్, వెంకటసుబ్బారెడ్డి, ఎస్ రామకృష్ణఅయ్యర్ గారలు సవరణను ప్రతిపాదించారు.

మూత్నరాష్ట్రిప్రభుత్వం తర్వాత జిల్లాను ఏర్పరచుకోవడానికి స్వేచ్ఛ కలిగించేటప్పుడు ఆలూరు, ఆదోని, రాయదుర్గంతాలూకాలు మెళ్కరూపనగుడి, బళ్ళారి ఫిర్కాలు, డోర్, పత్తికొండతాలూకాలు, కల్యాణదుర్గం, సత్తితాలూకాలుకలిపి బళ్ళారిజిల్లాగా ఏర్పరచాలని గౌతు లచ్చన్న, పి పుండరీకాక్షాచార్లుగారల సవరణను ప్రతిపాదించారు.

బళ్లారి విషయం ప్రకాశి ప్రాయాన్ను సరించి తేల్చాలని గూడా కృష్ణిక్ పట్టీవారి సవరణలు సూచిస్తున్నాయి. మద్రాసు ప్రాంతంలోని కర్ణాటక ప్రాంతాలను మైసూరులో చేర్చాలని కోట్కె శివయిల్ గారు సూచించారు బళకాపు లక్ష్మణదాసుగారు ఒరిస్సా రాష్ట్రంలోని తెలుగు ప్రాంతాలు ఆంధ్ర రాష్ట్రంలోకి రావాలన్నారు

అధికార సవరణ

మంత్రి పి సుబ్రహ్మణ్యంగారు ఈ సవరణను ప్రతిపాదించారు "ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన పిదప మైసంతత్వరలో కొన్నిప్రాంతాల్లో ఏర్పడిన తగాదాలను విచారించడానికి ఒకటిగాని అంతకుమించిగాని పరిహద్దు సంఘాలను నియమించాలి వారు ఆ ప్రాంతాల్లో ఆంధ్ర రాష్ట్ర సరిహద్దును తేల్చవలసి ఉంటుంది ఈ సందర్భమైన క్లాజులెల్లలో చేర్చాలి"

(3-వ పేజీ చూడండు)

రష్యాలో మరికొన్ని ప్రధాన సంఘటనలు

వారంరోజులలో సంభవమట

లండన్, జూలై 16 రష్యాలో బెరియాను తొలగించి, అరెస్టు చేయడంతో ఇల్లు అలకడం మాత్రమే ప్రారంభమైనదని, ఇకి పండుగ చేసుకోవడంద్వారా వచ్చేసరికి రష్యా ప్రభుత్వంలో ఇంకా ఎన్నో మార్పులు జరుగుతాయని, ఆ మార్పులు ఏమిటో వారం రోజుల లోపుగా ప్రకటితం కాగలవని సోవియట్ రేడియో నేడు ప్రకటించింది

రష్యా కేంద్రప్రభుత్వంనుంచి బెరియాను గెంటి అరెస్టుచేసిన అనంతరం రష్యాలోని ఇతర రాష్ట్రాలలోగూడా ఎన్నో మార్పులు జరిగిపోతున్నాయి యుక్రెయిన్ లో అంతరంగికశాఖా మంత్రి టిమోఫీ ఆర్మెనిటెంకో విచ్ స్ట్రాకోవ్ నియమితుడైనట్లు నేడు రేడియో ప్రకటించింది. ఇప్పటి దాకా ఈ పదవిని వహిస్తున్న పావెల్ మూషిల్ ఏమైందీ, ఏమి చేసేంది ఈరేడియో చెప్పలేదు

ఎస్తోనియాలో గూడా ఇట్టి మార్పులు జరుగుతున్నాయి. ఇప్పటికే దాకా ఇవాళ్టినిలోలిచ్ ఉప్పెంలో అధికారిగా ఉన్న న్యాయమంత్రిగా ఉండే జాడు, ఇప్పుడు ఆయన్ను తొలగించి ఆయన స్థానంలో వాల్టర్ రాన్సాలుగ నూర్చిపెట్టారు ఈ నియమాన్ని రాష్ట్రపోర్ట్ అధికారప్రతినిధి ఎస్ కుర్యూనిస్టు పత్రిక వెల్లడిచేస్తున్నది

బెరియా పుట్టిన రాష్ట్రమైన జార్జియాలో పెద్దఎత్తున పులిగాపు (పర్జీ) జరిగిపోతున్నది ఇంతవరకు ఇద్దరు మంత్రిగావున్న బి జి దకనోజోవ్ను బర్తరఫ్ చేసేశారు. పార్టీలోంచి మూసులోవ్ అనే ఆయన్ను తొలగించి వేశారు. బెరియా పేరు మీద గావున్న పార్టుల్లపేర్లు, కృశ్చాటకాలపేర్లు మార్చివేశారు బెరియా "చాపు" అని వున్నదాన్ని, "లెనిన్ చాపు" అని మార్చారు బెరియా జిల్లా అని ఒకటిపుంటే దానికి కాలినిన్ జిల్లా అని పేరుపెట్టారు

రష్యా రక్షణశాఖ నిర్ణయం

రష్యా రక్షణశాఖవారు నేడు పత్రికలకు రక్షణమంత్రి బుల్గనిన్ చెప్పిన ఉపన్యాసాన్ని విని, బెరియా బర్తరఫ్ను హర్షించి, రష్యా కమ్యూనిస్టు పార్టీ కేంద్రకమిటీని, సోవియట్ ప్రభుత్వాన్ని బలపరచడానికి నిశ్చయించుకున్నారు ఇజ్వెస్టియా పత్రిక ఒక సంపాదకీయాన్ని ప్రచురించి, బెరియా ఘాతుకాలను ఖండిస్తూ కఠినమైన శిక్షలు గడం మూలంగా, పౌరప్రజ్ఞవారికి పెద్ద ఓటమి కల్గిందని అంతా భావించాలని సోవియట్ ప్రజలను హెచ్చరించింది పైనచెప్పిన రక్షణశాఖవారి సమావేశంలో మార్షల్ బుల్గనిన్ ఒక్కడే గాక, మార్షల్ కుకోల్, మార్షల్ బుబ్లి, మార్షల్ వాసిలేవిస్కీ, మార్షల్ గోరూనోల్, జనరల్ టీఘరీవ్ లు మాట్లాడినట్లు, ఈ అంతా బెరియా ఘాతుకచర్యలను ఖండించినట్లు, "ప్రావ్దా" పత్రిక ప్రకటించింది

ఫ్రెంచివర్గాల అభిప్రాయం

జార్జియా అంతరంగికమంత్రి లావ్రెంటీ బెరియా అంతరంగికమంత్రి లావ్రెంటీ బెరియా అనంతరం పెద్ద పర్జీ జరుగనున్నట్లు, రష్యాలో ఈ పోరాటం అంతా అధికారం కోసంగా ప్రారంభమైనట్లు రూఢి అయిపోతున్నదని ఈడికక్ జోల్ బర్తరఫ్ తో రష్యాపోరాటాన్ని అట్టి అధికారం కోసం అయిన పోరాటంగా అంగీకరించవచ్చు అని బయటి ప్రపంచానికి ప్రకటించినట్లు అవుతున్నదని ఫ్రెంచి పరిశీలకులు భావిస్తున్నారు ఇక పారిస్ కు చేరుతున్న సమాచారం ప్రకారం మాలంకోవ్ 27 నుంచి రష్యా అంతటా అరెస్టులు మీద అరెస్టులు జరుగుతున్నట్లు తెలియవస్తున్నది బెరియా పతనం అనంతరం రష్యాప్రభుత్వం పోలియట్ అంతరంగికశాఖ ఉద్యోగులను, రహస్యపోలీసు శాఖలోని వారిని, పోలిట్ గూడచారిదళంవారిని తెగ అరెస్టుచేసి బెరియా పలుకుబడిని దుంపనేస్తున్నట్లు ఇచ్చట పరిశీలకులు వివాదాస్పదులను వ్యాఖ్యానిస్తున్నారు రష్యాలో పూర్వం జరిగిన పరిణామాలలోకి అనుపరించిన విధానాన్నే ఇప్పుడు మాలంకోవ్ గూడా అనుసరిస్తున్నాడని, బెరియాకు అనుకూలురయినవారిని, ఆయన అంటే భక్తిగల వారిని అందరిని పదవుల్లోంచి తొలగించి తన మనుష్యులతో ఆపదవుల్లో నింపుతాడని వీరు అంటున్నారు.

పశ్చిమ కేంద్రంలో పనివారితొలగింపు

న్యాయమూర్తి మహాజన్ సమర్థన

న్యూఢిల్లీ, జులై 16 'విశాఖపట్నం హిందూస్థాన్ నౌకానిర్మాణ కేంద్రంలోని పనివారిని కొందరిని తీసివేయడం సమర్థనీయమేనని న్యాయమూర్తి మహాజన్ నిర్ణయించారు నిర్వాహకులు ఉద్దేశించినట్లు 813 మందినికాక 800 మందిని తీసివేయవచ్చునని వారు సూచించారు

ఈ విషయమై నిర్వాహకులకూ పనివారికీ వచ్చిన తగాదాలో మధ్యవర్తిత్వం నెరపడానికి మహాజన్ నియుక్తులైన విషయం తెలిసిందే. వీరు సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా వుంటున్నారు

ఆరోగ్య రీత్యా అనర్హులైన వారినీ, 58 ఏళ్లకు పైబడినవారినీ, పలంటీర్లనూ ముందు తీసివేయాలనీ, మిగతావారిని విషయంలో 'చివరికి వచ్చినవారు ముందుగా వెళ్ళాలన్న సూత్రాన్ని మనపరించాలనీ, మళ్లీ చేర్చేటప్పుడు తొలగించినవారికి ప్రాధాన్య మివ్వాలనీ ఆయన సూచించారు

కేంద్ర అవసరాలకు మించి పున్నారనే కారణంచెప్పి నిర్వాహకులు గత ఏప్రిల్ 1-న 813 మందిని తీసివేశారు. దానిమీదట పనివారు సమ్మెచేశారు ఈ విషయం ప్రభుత్వానికి వాయిదా తీర్మానం రూపేణా చర్చకు వచ్చింది దరిమిలాను నిర్వాహకులు, పనివారల సంఘము తగాదాను న్యాయమూర్తి మధ్యవర్తిత్వానికి వదలడానికి ఒప్పుకున్నారు

మహాజన్ నిర్ణయాన్నుసారం పనిలోనుంచి తీసివేసినవారికి ఏప్రిల్ 1-నుంచీ 12 నూనెల జీతం, 12 నూనెలకు వచ్చే కరువుభత్యంలో సగం ఇవ్వాలి అనే దినుంచీ తొలగించే తేదీలోగా వారికి చెల్లించిన మొత్తాలన్నీ ఈ మొత్తంలో చేరతాయి. ఇదికాక, నోటీసుకు బదులుగా గానీ, సెలవల జీతానికుగానీ, గ్రాట్యూయిటీగా గానీ పనివారు పొందవలసియున్న జీతం ఇవ్వాలిసిందే

పనివారి సమ్మె అక్రమమేనని మహాజన్ అభిప్రాయపడ్డారు. అయితే ఉభయపక్షాలూ పారస్పర్యంతో ఒక ఏర్పాటుచేసుకొన్నారు కనుక సమ్మె కాలానికి కూడా జీతం, భత్యంలో సగం అనుమతించారు అంటేగాని, ఆ కాలానికి సెలవులజీతం జీతం మొదలైన ఇతర ప్రయోజనాలు వుండవు

జెట్ విమానవేగం

థర్డ్రాల్, (కాలిఫోర్నియా) జూలై 16 అమెరికావిమానబలానికి చెందిన ఒక కల్నల్ నేడు ఎఫ్ 86 శాబర్ జెట్ విమానాన్ని, గంటకు 715.7 మైళ్ల చొప్పున నడిపించి, ప్రపంచ ప్రమాణాలను మించిపోయినట్లు నేడు ప్రకటించబడింది

ఆంధ్ర బిల్లుకు అగ్రస్థానం

న్యూఢిల్లీ, జూలై 17 పార్లమెంటు వర్షాకాల సమావేశంలో ఆంధ్రరాష్ట్రి బిల్లుకే అగ్రస్థానం ఇచ్చినట్లు తెలిసింది ద్వితీయస్థానం మరణ నంతాల బిల్లుకు ఇచ్చారు దాంతు దివాలాబిల్లును త్వరలో నియమపడవేయాలని ప్రభుత్వం ఉద్దేశిస్తోంది అందువేత స్థానం దానికి లభించవేయాలని చూస్తున్నారు (స్వ వి)

రాజధాని క్లాజుపైకూడా కాంగ్రెస్ సభ్యులకు 'వోటు స్వేచ్ఛ'

మద్రాస్ కాంగ్రెసుపక్షనిర్ణయంపై సంజీవరెడ్డిగారి ప్రకటన

మద్రాసు, జులై 17 "మద్రాసు శాసనసభలో కాంగ్రెసు పక్షంవారు కాంగ్రెసుపక్ష శాసనసభ్యులకు ఇచ్చిన ఓటు స్వేచ్ఛ బిల్లులోని ఇతర క్లాజులకు వర్తించినటులే ఆంధ్ర రాజధానికిగూడా వర్తిస్తుంది ఇవాళ సాయంత్రం జరగుతున్న శాసనసభల ఆంధ్ర కాంగ్రెసు పక్ష సమావేశంలో ఆంధ్ర సభ్యులు రాజధాని సందర్భంలోగూడా ఓటు స్వేచ్ఛ కావాలని అడిగితే ఇస్తాము. బిల్లులోని కొన్ని విషయాలకు స్వేచ్ఛ కొన్ని విషయాలకు లేకపోవడం ఎల్లా కానగుతుంది" అని మద్రాసు శాసనసభల ఆంధ్ర కాంగ్రెసుపక్ష నాయకులు నీలం సంజీవరెడ్డిగారు ఇవాళ ఆంధ్రపత్రికి ప్రతినిధి అడిగ్గా చెప్పారు

సంజీవరెడ్డిగారిని అడిగిన ప్రశ్నలు వారిచ్చిన సమాధానాలు ఈ క్రింద ప్రచురిస్తున్నాము:

ప్ర: మద్రాసు శాసనసభల కాంగ్రెసు పక్షంవారు ఓటు స్వేచ్ఛకావాలని చేసినవిధంగా ఆంధ్ర రాజధానికి గూడా వర్తిస్తుందా?

జ: స్వేచ్ఛ అనేది పరిశీలనగా ఉండి రాజధానికి గూడా వర్తిస్తుంది

ఇతర విషయాలకు వర్తించి రాజధానికి వర్తించకపోవడం ఎల్లా కానగుతుంది?"

ప్ర: ఇప్పుడు కర్నూలు నుంచి తిరుపతికి రాజధాని మార్చాలని అంటున్నారు గదా కొందరు?

జ: రాజధాని విషయమై ఏమైనా మార్పు చేయదలచుకుంటే ఆంధ్ర శాసనసభ చెయ్యాలి గాని మద్రాసు శాసనసభకు ఎట్టి అధికారం లేదు ఆంధ్రరాష్ట్రం ఏర్పడ్డాక కర్నూలు కానుండలేదు అంటే వాళ్లేదు కావాలనివాని, గోల్కొండనగరాలనివాని మరికొందరు కావాలనిగాని రాజధాని మార్చుకొనే అధికారం ఆంధ్రశాసనసభ్యులకు వున్నది గాని, మద్రాసు శాసనసభ్యులకు లేదు. ఆంధ్ర శాసనసభ్యుల తీర్మానాలపై రేపో మాపో చర్చచేసి, కర్నూలు కాకపోతే రాజధానిలని నిర్ణయంచేశారు. మార్పుచేస్తే మార్పు అవసరమనితేలి స్తే ప్రధాన సమావేశంలో కే ఆంధ్ర శాసనసభ చేయవచ్చుగాని మద్రాసు-శాసనసభకు ఎట్టి అధికారమూ లేదు.

ప్ర: మద్రాసు శాసనసభవారు రాష్ట్ర ఖర్చులకోటరు మార్పు చేయాలని తీర్మానాన్ని చేస్తే ఏమి జరుగుతుంది?

జ: రాష్ట్ర కేంద్రప్రభుత్వంవారు లక్ష్యం చెయ్యరని నా దృఢాభిప్రాయం మార్పు ఏర్పడాలనే అది ఆంధ్ర శాసనసభే చెయ్యాలి.

ప్ర: ఈ సందర్భంలో తమిళ కాంగ్రెసు పక్షంవారు తమకు ఉన్న ఓటు స్వేచ్ఛ అధికారాన్నుపయోగించి తటస్థంగా ఉంటే?

జ: తటస్థంగా కాంగ్రెసు వారు ఉంటే ఇతర పక్షాల వారిని ఎవరుకాపాడగలరు? తటస్థంగా ఎం

(3 వ పేజీ చూడండు)

కాశ్మీర్ పరిష్కారానికి పూర్తి అవకాశాలు

పాక్ప్రధాని ఆశాభావం: నెహ్రూ కరాచీలో ఎక్కువరోజులు మకాంవేయాలని సలహా

కలకత్తా, జూలై 17: "కాశ్మీరు వివాదం పరిష్కారమవుతుందని అచ్చగా నేను ఆశించటమే కాదు దానికి పూర్తి అవకాశాలు కూడా ఉన్నవి" అని పాక్ ప్రధాని మహమ్మద్ అలీ నేడు డెండం విమానాశ్రయంలో పి. టి ఐ, విలేఖరితో మాట్లాడుతూ ప్రకటించారు.

"మీకు ముందువున్న పాక్ ప్రధానికి మనటుకు అవిషయంలో ఆశాభావం లేదా!" అని విలేఖరి ప్రశ్నించగా, అవిషయం తనకు తెలియలేదనీ, ఇప్పుడు కాశ్మీరు సమస్యా పరిష్కారానికి కొన్ని గట్టిసూచనలు కలిపిస్తున్నట్లు పాక్ ప్రధాని చౌధురీతో చెప్పగలనని ఆయన జవాబిచ్చారు.

కాశ్మీరు, భారతప్రధాని కాశ్మీర్ విభజనను సరిగా చర్చించాడున్న జార్తలను ఆయన ఖండిస్తూ, తాము లండన్లో విషయాన్ని పైపైన స్పృశించి, వివాదాంశాలను గుర్తించామని ఆయన తెలియజేశారు. ఆసంప్రదింపుల్లో పరిష్కారానికి తాము ఏమి యిచ్చామో దేనిని ఏమి యిచ్చామో అని అడ్డగా తనకుతెలియదనటంలో అర్థమేమి అని ఆయన అన్నారు.

పాక్ ప్రధాని ఢక్కానుంచి కరాచీ వెడుతూ- ఇక్కడ ఆగారు.

కరాచీలో నెహ్రూమకాం పొడిగింపు

కరాచీకి బయలుదేరేముందు ప్రధాని మహమ్మద్ అలీ ప్రధాని నెహ్రూను కరాచీ వచ్చినప్పుడు ఎక్కువరోజులు ఉండాలని కోరారు. దానివల్ల తమ సంప్రదింపులకు తగినంత వ్యవధానం ఉంటుందని ఆయన సూచించారు ఈ నెహ్రూ- మహమ్మద్ అలీ సంప్రదింపులు జూలై 25వ ప్రారంభమవుతవి ఇటీవల ఉభయదేశాల పారస్పర్య సంఘానికి సమావేశం కుదరటం ఒక మంచిసూచనగా అయిన అన్నారు.

పాక్ మంత్రివర్గంలో మైనారిటీ ప్రతినిధి?

పాక్ మంత్రివర్గంలో మైనారిటీ మంత్రి కొరకిని నియమించే విషయమై కరాచీ వెళ్లగానే తన సహచరులతో సంప్రదించి తేలు ప్రకటిస్తానని ఆయన అన్నారు.

బెంగాల్ ప్రయాణ 'విసా'లు

ఉభయ బెంగాల్ ల మధ్య ప్రయాణానుమతులు (విసా) పద్ధతికి అవకాశముంది ప్రజలు ప్రతికూలంగా ఉన్నారనీ, దానిని ఏ పక్షంవారూ ఉపేక్షచేయకూడదనీ మహమ్మద్ అలీ అన్నారు.

ఇండియా-పాకిస్థాన్ ప్రధానుల సమావేశ కార్యక్రమం సిద్ధం

ఉభయదేశ సారధ్యసంఘాల చర్చలు సమాప్తి

కరాచీ, జూలై 16: జూలై 25 న పండిత నెహ్రూ మహమ్మదాలీల చర్చించాల్సిన విషయాలను నిర్ణయించినమీదట ఇండో-పాకిస్థాన్ పారధ్యసంఘాల తమ చర్చలను ముగించాయి

ఏ విషయాలను గూర్చి ఉభయ దేశాల ప్రధానులూ చర్చిస్తారో ఈ సంఘాల నాయకులు వెల్లడించలేదు బయటపడిన కాశ్మీరు, కాందిశీకుల సమస్య, మైనారిటీల సమస్య మున్నగునాటివి వారు చర్చిస్తారని అందరికీ తెలిసే వున్నది.

కాల్వ నీటివివాదమై చర్చ జరుగుతుందా? అని అడ్డగా చర్చించవచ్చునని వారు చెప్పుతూ ఈ సమస్యా పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు ఉభయులకూ సంతృప్తి కలిగించాయని స్పష్టం చేశారు.

చేటిపథిలో కాశ్మీరు సమస్య చర్చనీయాంశం కాందిశీకుల శక్తి, మైనారిటీలసమస్య, కాల్వనీరు మున్నగునవి చర్చకువచ్చాయి ఇవిగాక 86 తగాదాల పరిష్కారానికి అవలంబించాల్సినపద్ధతిని పథివారు నిర్ణయించారు

ఇండో-పాకిస్థాన్ పునరుద్ధరణశాఖా మంత్రులు త్వరలో సమావేశంకావచ్చునని, అర్థికవిషయాలను చర్చించడానికి గూడా ఒక ఇండో-పాకిస్థాన్ పథ జరగవచ్చునని ఉభయ పారధ్యసంఘాల నాయకులు తెలిపారు.

భారత రాయబారవర్గంవారు చేటి అవరామ్నం విదేశాంగమంత్రి జఫరుల్లాఖాన్ను, రేపుపుదయం ప్రధాని మహమ్మదాలీని కలుసుకొని అనంతరం న్యూఢిల్లీకి [illegible] తెస్తున్నారు.

పన్నుల విధాన పరిశీలన సంఘంవారి ప్రశ్నావళి

వ్యవసాయాదాయాన్నికూడా లెక్కలోకి తీసుకోవాలా, లేదా అనే సమస్య

బొంబాయి, జూలై 17: నుంచి పన్నువిధానం లక్ష్యం ఏమైవుండాలి? మన పన్నువిధానంలో ప్రత్యక్ష పరోక్ష పన్నులకు ఏయే స్థానం వుండాలి? రాబడిపన్ను విధింపుపుగానా వ్యవసాయ కాదాయాన్ని ఇతర ఆదాయాన్ని ఒకపరచాలా అక్కర్లేదా? రాబడిపన్ను మీద సూపర్ పన్నూ కలిపివేయడం మంచిదా? ఎగుమతుల, దిగుమతుల వ్యాపారంలో ప్రభుత్వం పాల్గొనడం మంచిదా? ఉప్పు పన్నును పునరుద్ధరించడం ఉచితమేనా? పత్రికలమీద, ప్రకటనలమీద అమ్మకం పన్ను వేయడం సమంజసమా? అమ్మకంపన్ను బహుస్థానాలలో విధించడం మంచిదా, ఏకస్థానంలోనేనా? భూమిశిస్తు నిర్ణయం ఏ సిద్ధాంతాల ననుసరించి వుండాలి?-ఇవి భారతప్రభుత్వం నియమించిన పన్ను విధాన పరిశీలన సంఘం వారు తెలియారు చేసిన ప్రశ్నావళిలోని కొన్ని ముఖ్య ప్రశ్నలు ఈ ప్రశ్నావళిని ఇవ్వాళే ప్రకటించారు

డాక్టర్ జాన్ మత్తయ్ అధ్యక్షతనున్నగల ఈ సంఘంలో మైసూరుకు చెందిన డాక్టర్ వి కె ఆర్. వి. రావు కె. ఆర్ కె. చిదాన్, ఆచార్య వెంకటప్పయ్య, డాక్టర్ వి. కె. నుదకా సభ్యులు, సర్దార్ ఇందర్జిత్ సింగ్ కార్యదర్శి గత ఏప్రిల్ 1-న భారతప్రభుత్వం చేసిన తీర్మానం ద్వారా ఈ సంఘం ఏర్పాటైంది.

పన్ను విధానంనురించి పరిశీలన సందర్భంలో ఏయే విషయాలను పరిగణించాలో సూచించవలసిందిగా సంఘం కోరింది. దానిమీదట వివిధ సంస్థలు, వ్యక్తులనుండి 335 విజ్ఞాపికలు అందాయి ఇతర అంశాలను జాగ్రత్తగా పరిశీలించినమీదట యీ ప్రశ్నావళి తయారు చేశారు. ఇది 6 భాగాలుగా వుంది ఈ ప్రశ్నలకు సెప్టెంబరు 21 లోగా జవాబులు పంపాలి. వాటి నన్నింటినీ పరిశీలించినమీదట సంఘం వివిధ ప్రాంతాలకుపోయి అభిప్రాయాలు సేకరిస్తుంది.

మైసూరు, డాక్టర్ వి కె ఆర్. వి. రావు కె. ఆర్ కె. చిదాన్, ఆచార్య వెంకటప్పయ్య, డాక్టర్ వి. కె. నుదకా సభ్యులు, సర్దార్ ఇందర్జిత్ సింగ్ కార్యదర్శి గత ఏప్రిల్ 1-న భారతప్రభుత్వం చేసిన తీర్మానం ద్వారా ఈ సంఘం ఏర్పాటైంది.

పన్ను విధానంనురించి పరిశీలన సందర్భంలో ఏయే విషయాలను పరిగణించాలో సూచించవలసిందిగా సంఘం కోరింది. దానిమీదట వివిధ సంస్థలు, వ్యక్తులనుండి 335 విజ్ఞాపికలు అందాయి ఇతర అంశాలను జాగ్రత్తగా పరిశీలించినమీదట యీ ప్రశ్నావళి తయారు చేశారు. ఇది 6 భాగాలుగా వుంది ఈ ప్రశ్నలకు సెప్టెంబరు 21 లోగా జవాబులు పంపాలి. వాటి నన్నింటినీ పరిశీలించినమీదట సంఘం వివిధ ప్రాంతాలకుపోయి అభిప్రాయాలు సేకరిస్తుంది.

హైదరాబాద్లోని జాతీయ పురావస్తుసంపద భారతప్రభుత్వ పరం

హైదరాబాదు, జూలై 16: సంస్థానంలోని జాతీయ పురావస్తు విశేషాలన్నిటినీ భారత ప్రభుత్వానికి బదిలీచేసే పంగతికి సంబంధించిన విషయాలను గురించి అర్థశాఖామంత్రి దేవీసింగు చౌహాన్గారితోను, ఆశాఖకు చెందిన అధికారులతోను చర్చించుటకుగాను భారతప్రభుత్వపు విద్యాశాఖ కార్యదర్శి ప్రొఫెసర్ హుమాయూన్ కబీరుగారు ఈనెల 24 వ తేదీనాడు ఇక్కడికి వస్తున్నారు ప్రొఫెసర్ కబీరుగారు ఇక్కడి కార్యక్రమం ముగించుకొని 27వ తేదీనాడు మద్రాసుకు వెళ్లుతారు

ప్రపంచ ప్రసిద్ధి పొందిన అజంతా, ఎల్లోరా గుహలతో సహా సంస్థానంలో దాదాపు 200 పురావస్తు విశేష భాండారాలున్నాయి ఈ ప్రాచీనచరిత్ర స్మృతి చిహ్నాలలో కొన్నిటిని జాతీయస్మృతి చిహ్నాలుగా ప్రకటించాలని వాటి నిర్వహణ విషయమై బాధ్యతను కేంద్రప్రభుత్వం వహిస్తుంది. (స్వ వి)

గడియల పంచాంగం

శ్రీ విజయ సం॥ ఆషాఢ శుక్ల సప్తమి 1953 సం॥ జూలై 18 శనివారం

శుక్ల సప్తమి రా 9-14 వరకు తదనంతరం అష్టమి రా 2-56 వర్జ్యం రా 11 44 ల 1 81 వ.

కృష్ణ అష్టమి జూలై 19 ఆదివారం

అర్ధ అష్టమి రా 11-8 చిత్రి రా 5-38 వర్జ్యం రా 11-32 ల 1-16 వ.

ఆంధ్రపత్రిక

ఒకరోజుయినా దొరకనిదే పత్రిక యుత్సాహము లేక మనుషులు కనిపించి కొనుటకు పనిచేయుటకునే కలయికలు పరస్పరస్మృతిపథము కెక్కి-(మహాకవి శ్రీశ్రీ)

శ్రీ విజయ సం॥ ఆషాఢ శుక్ల సప్తమి శనివారం

రష్యాలో మార్పులు

మార్షల్ స్టాలిన్ మరణానంతరం రష్యాలో అనేక మార్పులు వచ్చినవి ముందు ముందు ఈ మార్పులు సోవియట్ ప్రభుత్వ ఎత్తులలో వచ్చినవి కమ్యూనిస్టు వ్యూహము మారినదేగాని, విధానములో ఎట్టి మార్పూ రాలేదని ఈ శాఖలను మాసాల సంఘటనలు స్పష్టం చేసినవి.

క్రెమ్లిన్ పాలకవర్గం ఎత్తులలో ప్రారంభమైన మార్పులు క్రమంగా పాలకవర్గానికే వ్యాపించినవి స్టాలిన్ అనంతరం 'సోవియట్ సార్వభౌమత్వం' ఎవరికి సంక్రమించాలి? అన్న ప్రశ్న ఉదయించడం సహజం. ఈ సమస్య ఇంతవరకూ పరిష్కారం కాకపోవడం కూడా సహజమే నిన్నటివరకూ దేశద్రోహులుగా పరిగణింపబడినవారు హఠాత్తుగా దేశభక్తులు కావడం, ఇంతవరకూ లెనిన్-స్టాలిన్ సూత్రాలకు భాష్యకారులుగా ప్రఖ్యాతి కెక్కినవారు అమాంతం దేశద్రోహులు కావడం రష్యా చరిత్రలో అపూర్వ సంఘటనలు కాదు

స్టాలిన్ మరణానంతరం రష్యాలో ఏ ఒక్క నాయకుడు స్టాలిన్ స్థానాన్ని ఆక్రమించలేడని ధృవపడింది ఏ ఒక్కరికీ రష్యాలో సమస్త అధికార అధికార సంస్థలపై స్టాలిన్ కన్న ఉండేంతగా పట్టు లేదు, ప్రాబల్యం లేదు అయితే కమ్యూనిస్టులు అందరు వాస్తవికదృష్టి కలవారు గనుక, నాయకత్వంకొరకు పోరాటం ప్రారంభించినా, కమ్యూనిస్టు సామ్రాజ్యాన్ని విచ్ఛిన్నం చేయడానికి కాపుకొనివున్న శక్తులకు అవకాశ మివ్వలేదు మాలెంకోవ్, మాలటోవ్ బెరియా, వొరోషిలోవ్ ప్రభృతులు పాలకవర్గంగా ఏర్పడ్డారు 1952 ఆఖరులో మార్షల్ స్టాలిన్ సమక్షంలో జరిగిన కమ్యూనిస్టుపార్టీ కాంగ్రెసులో మాలెంకోవ్ నిర్వహించిన ప్రముఖభూమికను గమనించిన వారందరూ, స్టాలిన్ తరువాత రష్యా ప్రధానమంత్రి మాలెంకోవ్ అని నిర్ణయించుకున్నారు పదవీస్వీకరణ సులభమేగాని, నిర్వహణ అంత సులభంగాదు

రాజ్యాధికారం ఇంతవరకు బెరియా పరంగా వుంటున్నది నియంతృత్వ రాజ్యాలలో పోలీసుశాఖ ఎవరి పరంగా వుంటే రాజ్యాధికారం వారి పరంగానే వుంటుంది బెరియాను ఈ శాఖనుంచి తొలగించుట ఆదిలో అంత సులభంగా కన్పించనందున మాలెంకోవ్ ఇంతకాలం అవకాశం కొరకు నిరీక్షిస్తున్నట్లు కన్పిస్తుంది

క్రుష్చెవ్ మరణానికి కారణభూతులని నిర్బంధింపబడిన వైద్యుల విడుదల జరిగినప్పుడే బెరియా పతనం అవన్నమైనదని అందరూ భావించారు అలాగే జరిగింది బెరియా బర్తరఫ్ అనంతరం ప్రారంభమైన మార్పులు లెనిన్ అనంతరం ట్రాట్స్కీ అనుయాయులను వదవులనుండి తొలగించడానికి స్టాలిన్ తీసుకున్న దర్యాప్తవలనే వున్నవి బెరియా పతనానంతరం సోవియట్ పాలకవర్గంగురించి శాస్త్రా, దేశంలో ఏ ఒక్కరూ ఈ భారాన్ని నిర్వహించలేరనీ ప్రముఖ నాయకుల సమష్టి నిర్ణయాలద్వారానే రష్యా పరిపాలన జరగాలని ప్రాజ్ఞా సూచించింది.

బెరియా పతనంవల్ల రష్యా ప్రజాసామాన్యంపై పోలీసు ప్రాబల్యం తగ్గిందని భావించవచ్చును తూర్పు యూరప్ రాజ్యాల్లోని ఇటీవలి సంఘటనలూ ఈ విషయాన్నే సూచిస్తున్నవి

"ఆంధ్ర" - "అంధ్ర"

ఆంధ్ర రాష్ట్రం అచిరకాలంలో అవతరింపబోతున్నది రాష్ట్ర శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ సి రాజగోపాలాచారిగారు, ఆంధ్ర రాష్ట్రావతరణ జరుగవలెనని సిఫారసుచేస్తూ ఆంధ్రరాష్ట్ర బిల్లును ప్రతిపాదించారు దర్పలుప్రారంభమై రెండు రోజులుగా సాగుతున్నయ్ ఇంకా పదిరోజులవరకూ సాగే సూచనలున్నయ్ ఈ బిల్లుకు శాసనసభలోని ఆయావిభాగాల వారందరూ అనేక సవరణలు ప్రతిపాదింపనున్నట్లూ, వాటి మీదతిరిగిఅనంతమైన సంరంభం జరగనున్నట్లూ, సూచనలు కనిపిస్తూవున్నయ్ ఈ సవరణలు రాజకీయ వర్గాలను దాటి భాషాసిద్ధాంత తర్జనభర్జనలుగాకూడా పరిణమించే అవకాశం కూడ సూచిస్తోంది

శ్రీ కె పరదాచారిగారు "ఆంధ్ర" అనే శబ్దాన్ని "అంధ్ర"గా మార్చాలని ఒక సవరణప్రతిపాదింపనున్నట్లువిని కిడి "ఆంధ్ర"కుబదులు"అంధ్ర" అని వుండాలనేవాదం యీ నాటిదికాదు ఒకరిద్దరు పెద్దల మనస్సుల్లో ఈ అభిప్రాయం పాటమరింపబడుట సహజం దాన్ని రోకంటిపాటుగా శాసనసభ్యులలో ప్రత్యేకంగా ప్రచారంచేస్తూ వుండటమూ, దాన్ని యెవ్వరూ కాతిరు పెట్టకపోవటమూ జరిగింది ఈ వాదం ప్రారంభమైన అనంతరం ఆంధ్ర సాహిత్యరంగంలో అనేకమంది సాహిత్యకారులు అనేక రచనలుచేశారు వాటిలో ఈ "ఆంధ్రవాదా"న్ని లేవదీసిన ఆ ఒకరిద్దరి రచనలు మినహాయించితే ఈ"అంధ్ర" శబ్దాన్ని సేకరించి ప్రయోగించినవారు మనకు ఒక్కరూ కనుపించరు సాహిత్య రంగంలోనే ఈ వాదానికి సిద్ధించిన అమోదం ఇలావుండగా దీన్ని ఇప్పుడు జాతి మొత్తానికి సంబంధించిన రాష్ట్ర విషయంలోకి తొప్పించి రాజకీయముద్ర వేయిందటానికి ప్రయత్నించటం వాంఛనీయం కాదు.

"ఆంధ్ర" శబ్దం మ్రుతాక్షర సంయోగమనీ అందువల్ల ఈ శబ్దంతో యే వ్యవస్థలను ప్రారంభించినా అవి కొనసాగవనీ వీరివాదం "ఆంధ్ర" శబ్దంతో ప్రారంభమయ్యే అనేక మహాసంస్థలు ఈ దేశంలో దిగ్విజయంగా సాగుతున్నయ్ "అంధ్ర" శబ్దంతో ఈ దేశంలో యే ఒక్క సంస్థా పుట్టలేదు, పుడితే బ్రతుకుతుందో లేదో మనం జోస్యం చెప్పలేము "అంధ్ర" శబ్దమే మృతాక్షర సంయోగం ఏనికి రాదంటే, "ఆర్యావర్తము" సంగతేమిటి?

"ఆంధ్ర"శబ్దంతో నే ఆంధ్ర రాష్ట్రోద్యమం ప్రారంభమైంది, విజయం లభించింది ఇప్పుడు దీన్ని ఆంధ్రగా మార్చటానికి ప్రయత్నించటం అప్రస్తుతమూ అసమంజసమూ

కలకత్తా స్థితి

తిరిగి పోలీస్ కాల్పులు: 261 మంది అరెస్టు

కలకత్తా, జూలై 16: ట్రాములు బహిష్కార ఆందోళనపందర్భంలో ఇవ్వాళ ఇక్కడ పోలీసులు కాల్పులు జరిపినందువల్ల ఒక వ్యక్తి మరణించాడని ప్రభుత్వం ప్రకటించింది ఒక సంఘమధ్య కలకత్తాలో పోలీసుల పైకెగసి బాణసు ముట్టడించగా ఈ కాల్పులు జరిగాయట.

ఇవ్వాళే మొత్తం 36 మందిని అరెస్టుచేశారు నిన్నరాత్రి 11 గంటల నుంచి ఈ సాయంత్రం 6 వరకు 24 గురు అస్పత్రులలో చేర్చబడారు నుంచి 20 మందిని మందు పేపి పంపించేశారు

పోలీసులు అనుసరించిన బడిబడివారి కోపం ఇల్లిల్లూ గాలించబోగా తీవ్ర ప్రతిఘటన వచ్చినందున లాఠీచార్జీలు, బాష్పవాయువు ప్రయోగాలు తిరచు జరిగాయి 50 మంది గాయపడ్డారు. రెండుబోట్ల రెండు బాంబులు పేలాయి. దక్షిణకలకత్తాలోనూ, 24 పరగణాలలో సూత్రాలు 144 వ సెక్షన్ అమలు జరిపారు

కమ్యూనిస్టు పార్టీకి చెందిన పార్లమెంటుసభ్యుడు ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ కలకత్తాలో ఒక అసాధ్యమైన పరిస్థితి ఏర్పడిందనీ, పోలీసులు అడవ శృంగ పట్టుకు కొట్టడంవంటి అత్యాచారాలను తాము స్వయంగా చూశారనీ, ఒకసారి కలకత్తావచ్చి చూడవలసిందనీ ప్రధానమంత్రికి విజ్ఞప్తిచేశారు

హైద్రాబాదు షెడ్యూల్ జాతి ఫెడరేషన్

హైదరాబాదు, జూలై 16 మూడురోజులుగా జరుగుతున్న షెడ్యూల్ జాతుల ఫెడరేషన్ కార్యవర్గసమావేశం శేషగిరితో ముగిసింది. కార్యవర్గం వారు ఆంధ్రరాష్ట్ర విషయమైకూడా సమాలోచన జరిపారు సూచనరాష్ట్రం పొందవలసిన ప్రయోజనాలు పరిధుల్లేలట్లు విశాలాంధ్రకు హైదరాబాదు శాశ్వతరాజధాని కావసనని కూడ సూచించారు. శాసనసభలలోనూ, పార్లమెంటులోలు షెడ్యూల్ జాతులకు ప్రత్యేకస్థానాలు ఏర్పాటు ఇట్లూగే కొనసాగాలని కోరారు షెడ్యూల్ జాతులకు చెందిన విద్యార్థులు తమ విద్యావ్యాసంగాలను పురోభివృద్ధి గా కొనసాగించుకొని పోవడానికుండుటకై ప్రభుత్వంవారు 50 లక్షల రూపాయలు నర్దుబాటు చేయాలనికూడ వారు కోరారు సమావేశానికి యల్ సుబ్బయ్యగారు అధ్యక్షత వహించారు.

పంచాయతీ ఎన్నికలపై కొన్ని ఫిర్యాదులు

అసెంబ్లీలో ప్రశ్నకు స్థానికశాఖమంత్రి సమాధానం

మదరాసు, జూలై 17 మదరాసు అసెంబ్లీ యీ దినం స్పీకరు శ్రీ కే శివషణ్ముగం పిళ్ళైగారి అధ్యక్షతనుండి పనూ వేళకైనప్పటికి ప్రశ్నోత్తరాలు మొదట జరిగాయి. రాష్ట్రమునందు జరిగిన పంచాయితీ ఎన్నికలు బహిరంగ ఓటింగ్ పద్ధతిని జరపడం అన్నే పిస్తూ కొన్ని విజ్ఞప్తులు ప్రభుత్వానికి అందినవని అవి విషయము గూర్చి జాగ్రత్తగా ఆలోచించి చిన్నచిన్న ప్రాంతాలలో తక్కువ ఖర్చుతో ఎన్నికలు జరపుటకు చేతులెత్తి అభిమతాలను తెలిపే పద్ధతియే మంచిదని ప్రభుత్వం విశ్వసించినదనీ స్థానికశాఖామాత్యులు శ్రీ ఎస్ శంకర రెడ్డిగారు శ్రీ శే వెంకయ్య ప్రశ్నకు బదులుగా చెప్పారు

ప్ర: ఈ పంచాయితీల ఎన్నికలు గురించి చాలా ఫిర్యాదులు ప్రభుత్వానికి అందినవా? ఎన్నికల తీగాదాల మూలమున హత్యలుకూడా జరిగాయా?

స: రెండు ఫిర్యాదులు మాత్రమే వచ్చాయి హత్యలు లేవు

ప్ర-ఎన్నికల అవినీతిదర్యాప్తులపై ఎన్నికాధికారులమీద ఆరోపణలు, అభ్యర్థులు పిటిషనులు వేలంవేసికొన్నట్లు ఫిర్యాదులు వచ్చాయా?

స:-చాలామందికు అన్నిపోట్లలో ఈ ఎన్నికలు పూర్తిఅయినయి అతి కొద్ది స్థలాలలోమాత్రంజరుగవలసియున్నవి ఎన్నికలు పూర్తిగానే జరిగాయని చెప్పగలను కందిరు తమఫిర్యాదులను కోర్టులకు ట్రిబ్యునలకు తీసుకపోయినట్లు అర్థిస్తున్నట్లు అవిపత్రికలు తెలియచేస్తే వారిమీద చర్యగైకొనబడుతుంది

ప్ర:- హైకోర్టు వారు రహస్య ఓటింగ్ పద్ధతి అవలంభించడం మంచిదని తమతీర్పులలో ఏమైనా పలహారాయిచ్చారా?

స-హైకోర్టువారు ప్రస్తుత పద్ధతి అంగీకరిస్తూ రహస్య పద్ధతి విషయమై తమఅభిప్రాయం సూచించినారు

ప్ర:- మేజరు పంచాయితీల ఎన్నికలందు బాలెటు కాగితాలను సూర్యుడు పేపే కొత్తపద్ధతిలో అక్రమాలు జరగటానికి అవకాశముప్పందున పెట్టి పద్ధతి ప్రభుత్వంతిరిగి ఆలోచిస్తుందా?

స - కొత్తపద్ధతిని అచరణలో పెట్టి చూస్తున్నాము రహస్యబాలెటుపద్ధతికి అనేక పిటిషనులు కావలసి యున్నది. ఈ పద్ధతికి ఆక్షేపణ లేదు.

ఎలిమెంటరీస్కూళ్ల ఉపాధ్యాయులు

ఎతిమెంటరీ స్కూళ్ల ఉపాధ్యాయులకు పరిగణ జీతాలు ముట్టజెప్పేస్కీమొక దానిని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని విద్యామంత్రి డా॥ యం వి కృష్ణరావుగారు ఒకప్రశ్నకు బదులు నాచెప్పారు.

హరిజన హాస్టళ్లు

హరిజనహాస్టళ్లకు అదనపు గ్రాంటులు 1952-53 సంవత్సరానికి ఆంధ్రలో 278 మదరాసు పరగణంలో 69 మిగతా రాష్ట్రంలో 229 యివ్వబడ్డది ఆంధ్రకు అందినమొత్తం రూ 41700 మదరాసు పరగణానికి రూ 10850 మిగతా రాష్ట్రానికి రూ 84850 గ్రాంటు క్రింద యివ్వబడినది విద్యామంత్రి డా॥ యం వి కృష్ణరావుగారు శ్రీ రాజేశ్వరరావు ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

అడిషనల్ గ్రాంటు పొందుటకు చేయవలసిన పనులు ప్రభుత్వం యేదైనా ఉత్తరవు యీసంవత్సరం చేసిందా అని ఒకసభ్యుడు అడిగగా ఎక్కువ గ్రాంటులు పొందుటకు చేయవలసిన బడ్జెటులో అవకాశం లేదని మంత్రిగారు అన్నారు

హరిజనహాస్టెలు రికగ్నిషన్

కాలేజీలలో 12 హాస్టెలులకు రికగ్నిషను 186 గ్రాంటులు పర్యాయులలో 18 హాస్టెళ్ళు 126 గ్రాంటులు మిగతా రాష్ట్రంలో 17 హాస్టెళ్ళు 248 గ్రాంటులు యిచ్చినట్లు విద్యామంత్రిగారు శ్రీరాజేశ్వరరావు ప్రశ్నకు బదులు చెప్పారు

శాసనసభ్యులము పబ్లిక్ సంస్థల విజ్ఞప్తులు

శాసన సభ్యులు, పబ్లిక్ సంస్థలు ప్రభుత్వానికి అందజేసే విజ్ఞప్తులు అందినట్లు వారికి తెలియపరచి వాటిమీద ఉత్తరవులు కూడ పంపబడుతున్నవి యం యల్ ఏ లకు జిల్లా అధికారులకు మధ్య సమన్వయ పరంబంధాలు ఉండటానికి కలసి సూచనలు చేస్తూ ఒక జీవోను ప్రభుత్వం 18-9 46 లో ప్రచురించినది-అదివరకంటే నిరుడు యం యల్ ఏ ల నుండి ఎక్కువ విజ్ఞప్తులు వచ్చాయి" అని ముఖ్యమంత్రి శ్రీ సి రాజగోపాలాచారిగారు శ్రీ గొరులచ్చన ప్రశ్నకు సమాధానంలో చెప్పారు.

ఆంధ్రరాష్ట్ర వెనుకబడ్డ జాతుల సంఘం

వెనుకబడ్డది జాతులకు కమిషనుకు అందజేయవలసిన విజ్ఞప్తిని గూర్చి ఆలోచించి తీయారు చేయుటకు ఉపసంఘ సమావేశము రాబోవు ఆదివారం 19 వ తేదీ జూలై 8 గం మైలాపూరు బ్రాడీస్ రోడు నెం 158 గృహంలో జరుగుతుంది. ఈ సమావేశం సభ్యులందరూ తప్పక విచ్చేయ ప్రార్థన

రష్యా బిల్లును పార్లమెంటుకు సిఫార్సు చేసే ప్రతిపాదనకు అసెంబ్లీ అమోదం

ఆర్థిక విభజనలో పట్టుదల కూడదని రాజాజీ: ఇరుగుపొరుగు స్నేహభావం ప్రధానమని హితవు

బళ్లారి సమస్యపై ముఖ్యమంత్రి వాక్సహాయం అవసరమని ప్రకాశంగారి ప్రసంగం

మదరాసు, జులై 16: ఆంధ్రరాష్ట్రబిల్లును పార్లమెంటులో ప్రతిపాదించాలని శిఫారసు చేస్తూ ముఖ్యమంత్రి చేసిన ప్రతిపాదనను మదరాసు అసెంబ్లీ ఇవ్వాళ ఏకగ్రీవముగ అమోదించింది

ముఖ్యమంత్రి దర్పకు సమాధానం ఇస్తూ "బళ్లారిని న్యాయమూర్తి విచారణనుండి తిప్పించాలని ప్రయత్నించానుకాని నా మాట నెగ్గలేదు అయితే బళ్లారి విషయం సరిహద్దు నిర్ణయసంఘ నియామకం గురించి ప్రభుత్వం తీసుకొని రాదలచిన సవరణక్రింద చేర్చాలనే ప్రకాశంగారి సూచనను అంగీకరించలేదు నిర్దుష్టంగ పేర్కొనకపోయినా బళ్లారికూడా సవరణక్రిందకి వస్తుందని అనుకుంటున్నాను" అని అన్నారు

ఆరంభంలో శ్రీ రాజగోపాలాచారిగారు ఆంధ్ర, పరిశిష్టరాష్ట్రముల మధ్య నుంచి స్నేహపరబంధాలు వుండుట అవసరమనిచెప్పి ఈ సందర్భమున ప్రకాశంగారు వెల్లడించిన భావాలను వర్ణించారు.

కమ్యూనిస్టుల కృషి ఫలితముగ ఆంధ్రరాష్ట్రం ఏర్పడుటలేదనీ, రాష్ట్రం యావదాంధ్రప్రజల కృషి ఫలితముగ ఏర్పడుతున్నదనీ గమనించాలనిహితం కూడ ముఖ్యమంత్రి చెప్పారు

"ఇప్పటికీ రాష్ట్రవిభజన కేవలం భావనుబట్టి జరగకూడదనే నా అభిప్రాయం అంతమాత్రంచేత ఆంధ్రరాష్ట్రమునకు నేను వ్యతిరేకినని అనుకోగూడదని" ముఖ్యమంత్రిఅన్నారు.

దర్పకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి ఎటువంటి సంఘటనలేకుండా సజావుగా బిల్లుపై చర్చ జరిపేందుకు పథ్యులను అభినందించారు.

"ముఖ్యంగా నా మిత్రుడు ప్రకాశంగారికి కృతజ్ఞత తెల్పవలసివుంది ప్రకాశంగారు మధురంగా మాట్లాడి దర్పకు శోభ తెచ్చారు. ఇది సుశ్రేష్ఠులతీరిన ప్రకాశంగారివంటి రాజకీయ పక్షాలకే సుసాధ్యం. మధ్యమధ్య ఉపన్యాసం గాడితప్పినట్లు కనిపించినా, పామరస్వభావకు అదంతా మూసివేసికంగా తోచ్చుతుంది అయన మరికొందరుసభ్యులు వివిధరకములయిన ఆక్షేపణలనుగురించి చెప్పారు. మనము కేవలం ఆ ఆక్షేపమీద బ్రతకలేకపోటు లేదు పదిరూపాయలు వచ్చినా పోయినా చివరికి ఎక్కువ లేదా ఏమీ వుండదు కావలసింది ఇరుగు పొరుగు వారి స్నేహం నిరంతర పరాయణ సుస్థిరమైన ప్రభుత్వం సమర్థతగల ప్రధానగల ఆంధ్రప్రభుత్వం ప్రక్కన వుండటంకంటే మించిన ఆక్షేపణ ఇంకొకటి లేదు అల్లాగే ఆంధ్ర ప్రభుత్వమునకు కూడా పరస్పరం సహకరించుకోవాలని దూరంగావున్న ఢిల్లీప్రభుత్వం మీద ఎక్కువ ఆధారపడకూడదనే విషయంలో ప్రకాశంగారితో ఏకీభవిస్తున్నాను.

కమక ప్రకాశంగారు ఇవాళ చిన్నమచలోపన్యాసంచేసి దక్షిణాది చరిత్రలో క్లిష్టసమయంలో మంచివాతావరణం కల్పించినందుకు చాల కృతజ్ఞత తెలుపుకున్నాను అనేకచర్చలు చూశాము కాని ఇంత ప్రధానమైనది మరొకటిలేదు సత్రమంగా మారిపరరాష్ట్రమును ఏర్పాటు చేయవలసివుంది

అందువలన స్నేహంలోనే గాక పరస్పరాభివృద్ధిలోనూ కొంతకాలం తీసుకున్నాను మేము ఇద్దరం వృద్ధులం ఇద్దరం పాత స్నేహితులం పరస్పరస్తుతిలోనూ కొంత కాలం తీసుకున్నాం దుకు పథ్యులు క్షమించాలి

బళ్లారి సమస్య

ప్రకాశంగారు బళ్లారి గురించి దీర్ఘంగామాట్లాడారు బళ్లారిని న్యాయమూర్తి విచారణనుండి తిప్పించుటకు ప్రయత్నించాను గాని నా మాట నెగ్గలేదు ప్రధానన్యాయమూర్తి రావటం జరిగింది. 'తీర్పు' అని వాడినందుకువిచారిస్తున్నాను. న్యాయమూర్తి అభిప్రాయం ఇచ్చారు. దానిని ఇండియా ప్రభుత్వం ఆమోదించింది. అందువలన నేను "తీర్పు" అని అన్నాను. నేను తీర్పు అంటే, కానిది తీర్పు కాదు. నేను అనినంతమాత్రమున తీర్పుఅయింది తీర్పుకాకపోయే పేరులో ఏమీలేదు. సరిహద్దు కమిషనియామకము గురించి ప్రభుత్వం ఒక సవరణ యిచ్చింది సరిహద్దు కమిషనియామకంవల్ల వచ్చే లాభనష్టం ఏమీలేదు

సవరణలో బళ్ళారిని చేర్చాలని ప్రకాశంగారి కోరికను అంగీకరించలేను నేను ప్రభుత్వంగ వ్యవహరిస్తున్నాను ఒకసారి ప్రయత్నించి విఫలమయ్యాను కేంద్రప్రభుత్వనిర్ణయానికి భిన్నంగ వ్యవహరించటానికివీలులేదు అవసరమైతే బళ్ళారికూడ ప్రభుత్వ సవరణక్రిందికి వస్తుంది అయితే బళ్ళారి స్పష్టంగ చేర్చబడదు. సవరణను ఏకగ్రీవముగ ఆమోదించిన చాల బాగుంటుంది

ప్రకాశంగారు "దీర్ఘశీర్షిక"గురించి ఆక్షేపించారు. రాజ్యాంగ లాంఛనములను తీర్చుటకు దీర్ఘశీర్షిక ఇవ్వబడింది అందులో అంతకుమించి ఏమీలేదు.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణం ప్రజాస్వామిక శక్తులకు విజయంగా పలువురు పేర్కొన్నారు. అది ఆందోళనకారులు భావమని కాదనవచ్చునని గాను వారి పరస్పరాభివందనకోసం కొంతకాలం తీసుకున్నాను మేము ఇద్దరం వృద్ధులం ఇద్దరం పాత స్నేహితులం పరస్పరస్తుతికోసం కొంత కాలం తీసుకున్నందుకు పథ్యులు క్షమించాలి

బళ్లారి సమస్య

ప్రకాశంగారు బళ్లారి గురించి దీర్ఘంగామాట్లాడారు బళ్లారిని న్యాయమూర్తి విచారణనుండి తిప్పించుటకు ప్రయత్నించాను గాని నా మాట నెగ్గలేదు ప్రధానన్యాయమూర్తి రావటం జరిగింది. 'తీర్పు' అని వాడినందుకువిచారిస్తున్నాను. న్యాయమూర్తి అభిప్రాయం ఇచ్చారు. దానిని ఇండియా ప్రభుత్వం ఆమోదించింది. అందువలన నేను "తీర్పు" అని అన్నాను. నేను తీర్పు అంటే, కానిది తీర్పు కాదు. నేను అనినంతమాత్రమున తీర్పుఅయింది తీర్పుకాకపోయే పేరులో ఏమీలేదు. సరిహద్దు కమిషనియామకము గురించి ప్రభుత్వం ఒక సవరణ యిచ్చింది సరిహద్దు కమిషనియామకంవల్ల వచ్చే లాభనష్టం ఏమీలేదు

సవరణలో బళ్ళారిని చేర్చాలని ప్రకాశంగారి కోరికను అంగీకరించలేను నేను ప్రభుత్వంగ వ్యవహరిస్తున్నాను ఒకసారి ప్రయత్నించి విఫలమయ్యాను కేంద్రప్రభుత్వనిర్ణయానికి భిన్నంగ వ్యవహరించటానికివీలులేదు అవసరమైతే బళ్ళారికూడ ప్రభుత్వ సవరణక్రిందికి వస్తుంది అయితే బళ్ళారి స్పష్టంగ చేర్చబడదు. సవరణను ఏకగ్రీవముగ ఆమోదించిన చాల బాగుంటుంది

ప్రకాశంగారు "దీర్ఘశీర్షిక"గురించి ఆక్షేపించారు. రాజ్యాంగ లాంఛనములను తీర్చుటకు దీర్ఘశీర్షిక ఇవ్వబడింది అందులో అంతకుమించి ఏమీలేదు.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణం ప్రజాస్వామిక శక్తులకు విజయంగా పలువురు పేర్కొన్నారు. అది ఆందోళనకారులు భావమని కాదనవచ్చునని గాను వారి పరస్పరాభివందనకోసం కొంతకాలం తీసుకున్నాను మేము ఇద్దరం వృద్ధులం ఇద్దరం పాత స్నేహితులం పరస్పరస్తుతికోసం కొంతక

రాష్ట్రబిల్లు పార్లమెంటుకు సిఫార్సు

(2-వ పేజీ తరువాయి)

పైకి తీసుకొని రావాలి ఉద్యోగుల పంపకం విషయంలో ఇండియా ప్రభుత్వం వారి సూచన బాగానే వుంది ఈ సమయంలో తమిళ ఉద్యోగులు కూడ ఇచ్చిపుచ్చుకొనే పద్ధతిలో వ్యవహరించాలని కోరుతున్నాను అని అన్నారు

పతేపా హేబులుగారు : ముస్లింలీగు తరఫున ఆంధ్రరాష్ట్రబిలును బలపరచి ఆంధ్రరాష్ట్రంలో ముస్లిములకు యే విధమైన ప్రాతినిధ్యం లేకపోవడం గూర్చి విచారం సూచించారు ఆంధ్రలో ముస్లిములవంటి మైనారిటీవర్గాలకు ప్రాతినిధ్యం ఇండియా ప్రభుత్వం కలుగజేయాలని కోరుతున్నాను

ప్రకాశంగారి ప్రసంగం

శ్రీ టి ప్రకాశంపంతులు గారు ఇల్లా ప్రసంగించారు:

ఈబిల్లు ముఖ్యమంత్రి అన్నమాదిరి ఆంధ్రుల శ్రేయస్సు ఆశించి తేబడిన దనీ నేను అనుకొను ఆంధ్రరాష్ట్రం తెలుగువారికిమాత్రం ఇది పర్యాప్తం కాదు. భారతప్రధానికి, ప్రధాన వ్యాయమూర్తులనీదా మౌలానాలని వారి విచారణ పర్యవసానము మనకు సువిదితమైనది శ్రీ సి రాజగోపాలాచారి గారు భారత ప్రధానితో తనకుగల పలుకుబడివల్ల మద్రాసు నగరం ఆంధ్రులకు లేకుండా చేయగలిగినారు. ఆ నిర్ణయం తనకు వ్యతిరేకమైతే తమ పదవికి రాజీనామా నిస్తానని హామీ వారు చెదరించారట. ఆంధ్రులేమి కేరం చేశారని వారిని ఈ విధంగా చేశారు.

చిత్తూరి

భారతప్రధాని నెహ్రూ, మౌలానా ఆజాద్ గార్లు బళ్ళారి సమస్యను తొందరపడి పరిష్కరించి, పుండుమీద పెట్టారు. ఇటీవల శ్రీ రంగా గారుకూడా భారతప్రధాని వద్దకువెళ్ళి యీ విషయమై నచ్చజెప్పటానికి ప్రయత్నించారుగాని ప్రయోజనం లేకపోయింది నెహ్రూకు రాజగోపాలాచారిగారే సలహా చెప్పగలరు గాని మరెవరికీ సాధ్యంకాదు

శ్రీ సి రాజగోపాలాచారి : మీ మాటలను అపార్థం చేసుకోగలరు గానీ, దానిని మీరు ఉపసంహరించు కోవాలని కోరుతున్నాను

ప్రకాశం : మీ రాజీనామాగాకోరితే ఉపసంహరించు కొంటాను మీరు ఈ రాష్ట్రం ముఖ్యమంత్రిగా ఉన్నంతవరకు అన్నిపక్షాలకు న్యాయం కలిగే విధముగ మీరు వ్యవహరించ జరపాలని కోరుతున్నాను ప్రతి పక్షమువారు మీకు యీ రీతిగా విజ్ఞప్తి చేసే వున్నారు నేను కూడా వారితో పాటు మీకు విజ్ఞప్తి చేయగల వాడను.

బళ్ళారిలో యిపుడు జరుగుతున్న సత్యాగ్రహ పద్ధతి నెహ్రూ రాజాజీ మొదలైన దేశ నాయకులు స్వయంగా వెనుక అవధరణలో పెట్టబడినారు కొత్తయేమీ లేదు. నేను స్వరాజ్య పత్రిక ప్రారంభించి నపుడు శ్రీ సి రాజగోపాలాచారి గారు శ్రీ ఇనిరామస్వామి నాయకరు 144 సెక్షను ఉల్లంఘించడానికి ఎవరు ముందాయని పోటీ వేసుకొన్న సంగతి నాకు తెలుసు అపుడు రాజాజీ తనే మొదటగా ఉండాలన్నారు. అదంతా పాత చరిత్ర ఇప్పటిస్థితి యేమైన పండితి నెహ్రూ అయితే నేమి యితర మంత్రులైతే నేమి అందరూ ప్రజల పేరుకలే రాజగోపాలాచారిగారు బళ్ళారి సమస్య పరిష్కారం విషయంలో తమ మాట పలుకుబడిని ఉపయోగించాలని కోరుతున్నాను.

చిత్తూరుజిల్లాలో వివాద ప్రాంతాల విషయమై కొండారీ కమిషను విచారణ జరిగే వరుకుమున శ్రీ వినాయకం తో పాటు నేను కూడా ఆ ప్రాంతాలకు వస్తాను. అక్కడి ప్రజలంతా తెలుగు వారే అవుతారు.

రాష్ట్రం ఆస్తిపాస్తుల విభజన విషయం బిల్లులో నున్న షరతులు ఆశ్చర్యకరముగా నున్నవి ఆ విషయాలు వివాదగ్రస్థము లైనవి గనుక యీ విధంగా బిల్లులో తేబడియుండుట కొత్త రాష్ట్రానికి జ్ఞానం చేయడం కాదు కొత్త జిల్లావారిగా చర్చ సమయంలో ఆ విషయాలను గూర్చి అభిప్రాయం తెలుపుతాను

శ్రీ పాటి శ్రీరాములు మద్రాసు నగరం చీఫ్ కమిషనర్ రాష్ట్రంగా ఉండునట్లు చేయటానికి ఉద్యోగించాడు ఈ సమస్య భవిష్యత్తును ఆలోచించ వలసివున్న సంగతి అయియున్నందున మొదట ఆంధ్రరాష్ట్ర శాసనసభే నేను ఒప్పుకొన్నాను

కాంగ్రెస్ పి యస్ పి పార్టీల మధ్య సంభాషణలు

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డిగారితో నూ పి యస్ పి పార్టీ యే కనీస కార్యక్రమంమీద తోడ్పడగలదో నేను సంభాషణలు జరిపి ఒప్పందానికి వచ్చి యున్నాను అయితే మంత్రివర్గ శాసనసభ గూర్చి యిప్పటివరకు ప్రస్తావనకు రాలేదు నూతన ఆంధ్రరాష్ట్రమున మంత్రివర్గము బ్రిటిషు రాజ్యాంగ పద్ధతి మోస్తరు నిర్మాణం కావాలి ప్రపంచంలో కెల్లా బ్రిటిషు రాజ్యాంగ విధానమే ఉత్తమమైనది ఆంధ్రలో అన్నిపార్టీలవారు తమ మాట విభేదాలన్నీ మరచి ఒక తాటిమీద నడుస్తూ ఐక్యతతో ఉండాల్సిన సమయమువచ్చియున్నది కాశ్మీరు రాజధాని నిర్ణయం విషయంలో ఏకమత్యంతో బాధించగలిగిన నిర్ణయం యీ మార్గంలో మనం ముందంజ వేయడమున వలెను కాంగ్రెస్ కృషికి లోకులు, పి యస్ పి మధ్య యిపుడు కుదిరియున్న ఏకమత్యము అన్నిటికంటే ప్రధాన విషయమైయున్నది ఇంతవరకు బాధించిన కార్యములు ఘనకార్యములు ఘనకార్యములే అయినవనూ భవిష్యత్తులో ఆంధ్రరాష్ట్ర మంత్రి వర్గ స్థాపన చేయవలసిన ఆత్యంత బాధ్యత యుతమైన పని జరుగవలసివున్నది అది సులభమైన విషయంకాదు మంత్రివర్గాలలో భేదాభిప్రాయాలను పంచుకొనే పద్ధతిని అతుకులబొంతి ఏకమత్యం పథకించి వున్నంతమాత్రం చాలదు. అట్టిది బ్రిటిష్ రాజ్యాంగం మార్గదర్శకాలలు అందరూ కలిసి ఒక జాతీయ కలిసి అయ నిర్ణయాన్ని ప్రభుత్వ బాధ్యత ఒప్పుకొనడం సవ్యమైన పద్ధతి యగును ఇది బాధ్యతతో కూడిన విషయం గనుక అందుకు అందరి సహకారాన్ని ఆశిస్తున్నాను.

ఆంధ్రుల వీడిపోతున్న సమయంలో తమిళులు యితరులు మనమంచిని కోరుతూ హాగనంపుతున్నారు. వారి సుహృద్భావమునంతటితో ఆగరాదు ఆంధ్రరాష్ట్రం పడిపోయినమీదట కూడా మిగతారాష్ట్రంలో తెలుగు వారు ఆ చెకులుఉంటూ వ్యాపారము యితర సంబంధాలు కలిగియుండగలదు గాన వారికి కలవిన విద్యామొదలైన సహకులు కొంతకాలంవరకు ఉండవిధ్వాలని కోరుతున్నాను

శంకరరెడ్డిగారు

శ్రీ శంకరరెడ్డిగారు మాట్లాడుతూ ఇల్లా చెప్పారు - ఈ విషయమై మాట్లాడేటప్పుడే ఆపరేషన్ అయిన తరువాతి వుండే స్థితిపరిలోచిస్తుంది బాధ తప్పుతున్నందుకు పంతోషం, కోతి జరిగి నందుకు బాధగ వుంటుంది అల్లాగే రాష్ట్రం ఏర్పడుతున్నందుకు పంతోషం విడిపోతున్నందుకు బాధగవుంది బళ్ళారి ఉద్యమం విషయంలో ఆ ప్రాంతమునకు పెద్దన మంత్రులలో ఒకడిని మిత్రా గ్రామాలకు వెళ్లలనుకున్నారు గాని అప్పుడు అల్లరు జరిగినందున వారు మాని వేసి అంకెలను, పరామర్శ సమ్మటానికి వీలులేని అంకెలను అదాము చేసుకొని తీర్పు ఇచ్చారు. పరిహారం పంపిణీ ఏర్పడినప్పుడు బళ్ళారి విషయమును పునర్విచారణకు పెట్టటం ఏమంతి కష్టమైన విషయంకాదు ఆంధ్రరాష్ట్రం చాల పెద్దది కనుక పరిహారం సమస్యలు చాలా వుంటాయి కుటుంబాల పంపిణీలో బళ్ళారి రాష్ట్ర పంపిణీలోకూడ కొందరు కొన్ని విషయాలను భరించవలసి వుంటుంది మద్రాసు రాష్ట్రమును పాలించిన వారంతా తెలుగువారే అందువలన బుద్ధి పూర్వకముగ ఆంధ్రులకు అన్యాయం జరిగిన దనటానికి వీలు లేదు అన్యాయమునకు ఇతర కారణములుండి వుండవచ్చును. ఉద్యోగాలలో ఆంధ్రులు తక్కువగా వున్నారంటే ఒక్క వాదులో వచ్చినలోటు గాదు. ప్రకాశంగారు కొంతకాలం పాటు ముఖ్యమంత్రిగా వుంటే అన్యాయం కొంతవరకు తీరదేమో నేను ఆంధ్రరాష్ట్రము కొరకు పోరాడిన వారికి ధన్యవాదములు అర్పించుటకు లేచాను. ఆంధ్ర శాసన పక్షములంతా కలసి కర్నూలును రాజధానిగ నిర్ణయించారు. చాలమంది దానిని మూర్ఖగోరుతూ వినతలను ఇచ్చినట్లు తెలుస్తున్నది వాటిని పునఃపరిశీలించి గోరుతాను. పత్రికలు, కొన్ని పార్టీలు ప్రచారము చేసినంతిపాడు పట్నం కాదు. కర్నూలు పరిణామలను ఉపసంహరించుకొని ఎడల అనుమానం ఏర్పడి అల్లరులు కలిగే ప్రమాదం వాటికి కర్నూలులో రాజధాని ఏర్పాటుకు తగిన ఏర్పాట్లు చేయటం కష్టం అని అన్నారు

తరువాత రాజగోపాలాచారి గారు చర్చకు సమాధానమిచ్చారు.

ఆంధ్ర సరిహద్దులు : అధికారసవరణ పైచర్చ

[1 వ పేజీ తరువాయి]

ప్రభుత్వ సవరణను గూర్చి రాజగోపాలాచారిగారు ఇల్లా అన్నారు:- "చాలామంది హైదరాబాదు, ఒరిస్సా, మధ్యప్రదేశ్ మున్నగు ప్రాంతాలన్నిటినిగూర్చి సవరణలు ప్రతిపాదించారు ప్రభుత్వ సవరణలో సూచించిన సరిహద్దుకుమించి ఉన్నగీ ఈ సభా నిర్ణయంవల్ల మార్పు ఉండదు ఈ బిల్లు ఒక్క ఆంధ్ర రాష్ట్ర నిర్మాణానికి సంబంధించినదే మాత్రమే ఇతర రాష్ట్రాలను భాగాలను గూర్చి మనం చర్చించి లాభంలేదు ఆంధ్ర రాష్ట్రానికి సంబంధించినంతవరకు అభిప్రాయాలను వెల్లడింప వచ్చును అంటేగాని భాషా ప్రయుక్త రాష్ట్రాలన్నిటిగూర్చి చర్చచేసి ఆ భారాన్నంతా పంపవలసిన పరం లేదు అట్టి సూచనలను వారు తీసివేయడం తథ్యం కావలిస్తే సభ్యులు తమ అభిప్రాయాలను సవరణలను గూర్చి మాట్లాడేటప్పుడు చెప్పవచ్చుగాని సవరణలన్నీ ఓటుకు పెట్టమని పట్టుపట్టరాదని విన్నవిస్తున్నాను

"భారతప్రభుత్వంవారు సరిహద్దు సంఘాలను వేసినా వారు విచారణ జరిపి అది ప్రభుత్వానికి నివేదిక సమర్పించిన మీదట దాన్ని అమలు జరపడానికి పార్లమెంటులో మరో బిల్లు రావాలి, కనుక ఇప్పుడున్ని సరిహద్దు సమస్యగూర్చి చర్చించడం నిష్ప్రయోజనం సం కొగలదు అయినా ఈ ప్రభుత్వం వారి అభిప్రాయాలను గూర్చి ప్రజలలో ఎట్టి శంకకు తావులేకుండా సరిహద్దుల గూర్చి అభిప్రాయాల తెలపడానికి ఈ సవరణ తెచ్చారు ఫలానా ప్రాంతంలో విచారణ చేయండని సూచించక భారతప్రభుత్వం యొక్క నిర్ణయానికే వదిలిపెట్టాను. విశాలాంధ్ర గురించి, అన్ని ప్రాంతాల సూచి ఉదహరించి వారి సరిహద్దుప్రాంతాలను దృష్టిలో ఉంచుకొనే ఈ సవరణను సూచించాను.

శ్రీ విశ్వనాథం:- తమిళులున్న ప్రాంతాలవడంలో ఏ ప్రాంతాలని ప్రభుత్వంవారి తాత్పర్యం బళ్ళారి అందులో చేరుతుందా?

శ్రీ రాజగోపాలాచారి - ఆ విషయం భారతప్రభుత్వంవారే నిర్ణయించగలరు బళ్ళారినిగూర్చి కేంద్రప్రభుత్వం ఒక నిర్ణయం చేసింది. దాన్ని గురించి అడిగితప్పని స్పష్టంగా ఎదిరించడం యుక్తికాదు. ఎద్దును కొమ్ములపట్టుకు తో లగడియ యత్నించడం కీటుకు తెలుగుకొని పని చేయడం అవసరం తీలుసుకు పని చెయ్యాలి ఇంకా బండగా చెబితే గూడ్సు జరగడానికి ఉన్న అవకాశంకూడా పోతుంది

ప్రకాశంగారు:- బళ్ళారి విషయం నిర్ణయం జరిగిపోయినదని రాజగోపాలాచారిగారు అంటారు. నేను ఒప్పుకొను బళ్ళారిని అంత సులభంగా ప్రజాభిప్రాయానికి భిన్నంగా మైసూరులో చేర్చరాదని వాదించడానికి సభ్యులందరికీ హక్కుంది ప్రభుత్వ సవరణలోని పదాలతో నాకు తిగాదా లేదు విశాలాంధ్రగూర్చి అన్ని పరిహద్దులనుగూర్చి సవరణలు పథి వారి ఎదుట ఉన్నాయి

వీటిపై చర్చచేసి పథివారి అభిప్రాయాన్ని కేంద్రానికి పంపించాలి బళ్ళారివిషయం ఈ విచారణలో ఉన్నదా లేదా చెప్పండని విశ్వనాథంగారు అడుగుతున్నారు కాని రాజగోపాలాచారిగారు అంతి తేలిగ్గా కొరకుపడే మనిషి గాదు

శ్రీ రాజగోపాలాచారి- నేను కొరుకబడనివాడనని గాదు అవిషయం కొరుకుకుబడింది తమిళులున్న ప్రాంతాలు విచారించాలని సవరణ చెబుతోంది. బళ్ళారిలో తమిళు ఉన్నవిషయం పర్యవసాన పైద్యమే. అది విచారణాంశమే అని ప్రకాశం, విశ్వనాథంగారలనవచ్చు సవరణలో బళ్ళారిపేరు చేరిస్తే ప్రభుత్వాన్ని ప్రత్యక్షంగా ఎదుర్కొంటున్నట్లు ఉంటుంది తమిళులున్న కొన్ని ప్రాంతాల్లో ఒకటిగాని, అంతకు మించిగాని సరిహద్దుసంఘాలను నియమించాలని తీర్మానం సూచిస్తోంది అనగా తమిళు ఎక్కడఉన్నా విచారణ చేయించవచ్చునట్లే బళ్ళారిలో తిగాదా మునిసిపాలిటీ లేదా అన్నదాంట్లో ఎకాభిప్రాయంలేదు భారతప్రభుత్వంవారు చేసిన నిర్ణయాన్ని ఎదిర్చినంగాక వారు ఆలోచించడానికి అవకాశం వదలిపెటడం మంచిది గతంలో జరిగిన విషయాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం సవరణ తీయడం కుదిరే పని కాదు ఈ కనిపిస్తుంది ఈ విషయాన్ని ఎంతో సులభంగా చెప్పాలో అంతే సులభంగానే బోధపరిచాను.

శ్రీ ప్రకాశం : ముఖ్యమంత్రి హితవును స్వీకరిస్తాను అని నేను యోచిస్తున్నాను అయితే ఈ వ్యవహారం తిప్పితిప్పాయింది తిప్పితిప్పి వ్యవహారాన్ని సరిదిద్దాలి ఈ ప్రాంతాన్ని మైసూరులో చేర్చి వేస్తూ భారతప్రభుత్వం పొరపాటైన నిర్ణయం చేసింది అ తప్పును సరిదిద్దే యుక్తంగా వ్యవహరించే కర్తవ్యం భారత ప్రభుత్వం వారిపైనే ఉన్నది అందుకోసం బళ్ళారి ఊసు మళ్లీ ఎత్తేదిలేదని కేంద్ర ప్రభుత్వం సులభంగా త్రోసిపెయ్యడం సబబుగా లేదు సరిహద్దుల సమస్యను ఎత్తుకున్నప్పుడు బళ్ళారి విషయాన్ని కూడా పునర్విచారణ చెయ్యాలి ఆంధ్రరాష్ట్రనిర్మాణంలో మైసూరు రాష్ట్ర ప్రపక్తి ఎందుకు? చాలా సరిహద్దులు వ్యవహారాలు చేయవలసి ఉన్నవి ఆస్తులు, పశువులను ఒప్పగించి పెట్టినట్లు ఈ ప్రాంతాలను కేంద్రం మైసూరుకు ధారపోసేసింది ప్రజల అభిప్రాయాలను హక్కులను తృణీకరించి భారత ప్రభుత్వం వ్యవహరించింది"

"ఏకగ్రీవ అభిప్రాయం పంపడం నిజంగా సహాయపడుతుంది ఏకగ్రీవంగా వుండాలని ముఖ్య మంత్రి అంటున్నారు అందరి ఎండ్లుగా బళ్ళారి ప్రభుత్వ రికార్డులు లెక్కలూ తెలుగులో ఉన్నవి మూడేండ్లుగా అన్నాను అంటే అది తప్పని గోడగారు అంటారు ఆయన పుట్టక పూర్వంనుంచీ ఈ వ్యవహారాలు తెలుగులో సాగుతున్నవి ప్రజాభిప్రాయం ప్రకారం ఈ సరిహద్దు పరిష్కారం గావాలని ప్రజలు కోరుతున్నారు సరిహద్దు సంఘానికి ప్రజాభిప్రాయ నిర్ణయానికి తేడా ఉంది అందువల్ల ప్రభుత్వ సవరణ మనం అంగీకరించవచ్చు పనుకుంటాను అన్ని పార్టీల శ్రేయస్సునుంచి ఇతర చర్చలకు అనుగుణంగా ఈ పని చేయవచ్చు విశాలాంధ్ర కావాలని అంటున్నాము. దాన్ని అంగీకరించడం, అవిషయాలన్నీగూడా రావడం సంతోషంగా ఉంది

శ్రీ సి వి కె రావు: ఆయ్యా చర్చ అంతా ఇచ్చట పెద్దలమధ్య శాంతి మితిమీరుతుందా? ఇతరులకు అవకాశం ఇస్తారా?

స్పీకరు: పూర్తి అవకాశం ఇస్తాం

శ్రీ లచ్చన్న: తెగాదాలున్న కొన్ని ప్రాంతాలంటే ఏవి?

శ్రీ రాజగోపాలాచారి: తెగాదాలున్న కొన్ని ప్రాంతాలు

లచ్చన్న:- ఒరిస్సా సరిహద్దు ఇందులో కి వస్తుందా?

శ్రీ రాజగోపాలాచారి:- అది ప్రస్తుతం ఈ సవరణక్రింద తెలిపిన తిగాదా ప్రాంతంగా రాలేదు

లచ్చన్న:- కాపనోలంఘన పూర్వకమైన అల్లరులు వుంటే తిగాదా ప్రాంతమనీ, కాపనబద్ధంగా ఆందోళన చేస్తున్నచోట తిగాదా ప్రాంతం గానీ ముఖ్యమంత్రిగారి భావమా?

ప-గౌరవ అధ్యక్షుడు తెలిపి తేటలుగా చెప్పారు యక్కడ కాపనబద్ధంగా ఉంటే, ఎక్కడ కాపనవ్యతిరేక మౌతారు చెబుతారు

శ్రీ లచ్చన్న -ఒరిస్సా సరిహద్దును గూర్చి అఖిలభారతీ కాంగ్రెసువారు కేంద్రప్రభుత్వంవారు గూడా పునర్విమర్శ చేస్తామని హామీ ఇచ్చారు

శ్రీ రాజగోపాలాచారి :- గౌరవ అధ్యక్షుడు చెప్పింది క్రమంగానే ఒరిస్సా రాష్ట్రంలో భాగాలను తిగాదా ప్రాంతంగా చెప్పడానికి ఈ బిల్లులో ఆధారంలేదు

శ్రీ శిరసప్ప : బళ్ళారి తాలూకా విషయం తేలిపోయింది కొందరు సరిహద్దు సంఘాన్ని కొందరు ప్రజా నిర్ణయాన్ని కోరుతున్నారు ఏది కావాలో స్పష్టంగా చెప్పమనండి తిగాదా ఉన్న తాలూకాలు ఆలూరు ఆస్కాని, రాయదుర్గం తాలూకాలు గాని బళ్ళారి కావేగాదు.

శ్రీ రాజగోపాలాచారి : చిత్తూరుకు బళ్ళారి ప్రాంతాల గూర్చి కొంతి తేడా ఉంది భారతప్రభుత్వం వారు సరిహద్దు నిర్ణయ సంఘాన్ని అక్కడ ఒప్పకుంటారో లేదో చూడ్డాం వారు ఒప్పకుంటే పరిహద్దు సంఘాన్ని వయ్యడానికి ఆక్షేపణలేదు సరిహద్దు సంఘాన్ని వేసినప్పుడు ప్రజాభిప్రాయ నిర్ణయం ప్రకారం తేల్చుకుంటారో ఏవిధంగా తేల్చుకుంటారో యాడాలి అంతిర్జాతీయ ప్రాముఖ్యం ఉన్నవాటిలో ప్రజానిర్ణయం జరగాలిగాని ఇట్టి విషయాల్లోగాదు కొత్తరాష్ట్ర ఇట్టి వాటిలో అదిలోనే ప్రజానిర్ణయంతో బయలుదేరి శీఘ్రముబద్ధమైన అభ్యుదయం పాధ్యం గాదు

శ్రీసిద్దవనగౌడ : బళ్ళారి విషయం అదివరకే తీర్పు అయిపోయింది గనుక మళ్లీ తిరుగదోడటానికి వీలులేదు ఈ విషయంలో ప్రజానిర్ణయంగూడదు

శ్రీ మోటూరి హనుమంతరావు (కమ్యూనిస్టు) : ప్రభుత్వం వారు తెచ్చినసవరణను ప్రతిఘటిస్తున్నాను వారు ఇంకా వివరణఇస్తే పునర్విమర్శ చేయగలరు. మద్రాసు తిగాదా ప్రాంతంగా ఉంది. మైసూరుప్రాంతం అని మనం చేర్చకపోతే తెలుగువారు ప్రాంతం అంధ్రలోకి వచ్చే అవకాశం ఉండదు విశాలాంధ్ర విషయం తరువాతి చూచుకోవచ్చు మైసూరు పరిశిష్టరాష్ట్రాల ప్రపక్తి ఇక్కడ ఉంటి తీరాలి

శ్రీ బాగారాజన్ (స్వ) అనిశ్చయంగా పదిరిపెయడంకంటే స్పష్టంగా బళ్ళారి అని చేర్చడం మంచిది శీఘ్రపాతే ఈ పందిర్యంలో జరిగే ఆందోళన వృధాకావచ్చు

శ్రీ కొక్కెల చెయిల్ (ప్రజాపోషలిస్టు). ఆంధ్రులు హిట్లరు భాషలో మాట్లాడుతున్నారు

శ్రీ సి వి కె రావు ఆంధ్రులను గౌరవసభ్యుడు హిట్లరుతో పోలుస్తున్నందుకు ఆక్షేపిస్తున్నాను

శ్రీ కొక్కెల చెయిల్ కర్నాటక ప్రాంతాలను గూడా ఆంధ్రులు కోరుతున్నారు. ఆంధ్రులను నేను హిట్లరుతో పోల్చలేదు

ఆ భాషలో మాట్లాడుతున్నారన్నాను. నీలగిరిలో కన్నడప్రాంతంఉంది అది మైసూరుకు చేరాలి. మద్రాసు రాష్ట్రంలో కన్నడంమాట్లాడే ప్రాంతాలన్నిటినీ మైసూరులో చేర్చాలి

శ్రీ సి వి కె రావు: చిత్తూరు బళ్ళారి ప్రాంతాలేగాక ఇతర సరిహద్దుల తిగాదాలు ఉన్నవి అవాన్లు గారు ఈ రెండు ప్రాంతాల్లో పరిగాలు ఉన్నట్టుల చూపిస్తున్నారు మధ్యప్రదేశ్, మైసూరు మున్నగు ప్రాంతాల్లోఉన్న ఆంధ్రం మాట్లాడే ప్రాంతాలను ఆంధ్ర రాష్ట్రంలోకి చేర్చాలి

శ్రీ కె విశ్వనాథం (ప్రజాపార్టీ) ముఖ్యమంత్రి చెప్పినమాట ప్రకారం నిజాన్ను తెలుసుకునేగాని, తెలుగులను గాని, కర్నాటకులనుగాని మద్రాసుప్రభుత్వం బలపరుస్తున్నట్టుల లేదు. అప్పమ్మగారివదలడంవల్ల లాభం లేదు. చిత్తూరుజిలా నిర్వివాదప్రాంతంగా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ప్రకటించకందుకు మేము అనుమతి తెలుపుతున్నాము కొంగల్పట్టు, ఉత్తరాన్నాటు, హోసూరు ప్రాంతాలకు సరిహద్దు విచారణ సంఘం వెయ్యడానికి మాకు ఆక్షేపణలేదు తిరుగులేదు గూడా సరిహద్దు విచారణ సంఘాన్ని కాని వ్యండి మద్రాసు అంటే పరిశిష్ట రాష్ట్రంలోని ఆంధ్రులకు చాలా మాజా కలదు అందువల్ల కర్నూలు రాజధాని గల ఆంధ్ర రాష్ట్రంలో చేరడానికి వారు ఒప్పుకోరు. వీరి ఆందోళనవల్ల ఎంత సమ్మోహంగా ఆంధ్రులు మాట్లాడితా వీరు ఆంధ్ర రాష్ట్రానికి పోరు బళ్ళారి ఆంధ్రులు ఎంత గోల పెట్టినా కర్నాటకులకు నిజమైన హక్కు ఉన్నప్పుడు ఆంధ్రులు ఎత్తుకు పోలేరు కర్నాటకులు తమ ప్రాంతం ఎక్కడకో పోతుందని భయపడ వలసరంలేదు బళ్ళారి, చిత్తూరు, తగాదా ఉన్న ఏ జిల్లాను గాని తెలుగుదేశం ఉపయోగపడు పున్న ప్రాంతాలే

విశాఖజిల్లాలో చౌకడిపోల స్థాపనకు ప్రభుత్వ ఉత్తర్వు

